జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 65 | శనివారం 26 జూలై 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## తెలంగాణ కేబినెట్ భేటీ.. వాయిదా ఎందుకంటే..?



హైదరాబాద్,జూలై 25 సందేశం టైమ్స్ : తెలంగాణ కేబినెట్ ఈనెల 28కి వాయిదా పడింది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం వాయిదా పడింది. ఏఐసీసీ సమావేశం లో పాల్గొనడానికి గాను మంత్రులు పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖ , వాకిటి శ్రీహరి ఢిల్లీకి వెల్లారు.వీరితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఐదుగురు మంత్రులు ఢిల్లీలోనే ఉన్న కారణంగా కేబినెట్ సమావేశాన్ని వాయిదా వేయాలని నిర్ణయించారు. ఈ భేటీని ఈ నెల 28న మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తామని వెల్లడించారు.

## ఎస్తోనియా తో

## తెలంగాణ ప్రభుత్వ పరస్పర సహకారం..



హైదరాబాద్, జూలై 25 సందేశం టైమ్స్ : ఇ-గవర్నెన్స్ , హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్ లో ప్రపంచంలోనే అద్భుత ప్రగతి సాధించిన 'ఎస్తోనియా' సహకారం తీసుకుంటామని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ రెండు రంగాల్లో ఎస్తోనియా దేశం అగ్రగామిగా ఎదగడం అబ్బురపరుస్తోందని ఆయన ప్రశంసించారు. శుక్రవారం ఎస్తోనియా రాయబారి మ్యారియే లూప్ ఆధ్వర్యంలో సచివాలయంలో తనను కలిసిన వాణిజ్య ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. వీరిలో ఇన్ఫర్మేషన్ , కమ్యూనికేషన్ టెక్నాలజీ , కృత్రిమ మేధ , రోబోటిక్స్ , ఆరోగ్యరంగాల ప్రతినిధులున్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ లో ఇంకా ప్రథమ దశలోనే ఉందని, వంద శాతం ప్రగతి సాధించిన ఎస్తోనియా తమకు సాంకేతిక సహకారం అందించాలని శ్రీధర్ బాబు కోరారు.

## బీసీల నోటి కాడి బువ్వను కాజేసేందుకు బీజేపీ కుట్రలు



న్యూఢిల్లీ, జూలై 25 సందేశం టైమ్స్ : బీసీల నోటి కాడి బువ్వను బీజేపీ నేతలు తన్నే కుట్రలు చేస్తున్నారని మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి దుయ్యబట్టారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బీసీ వ్యతిరేకి అని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఫ్యూడలిస్టు అని మండిపడ్డారు. శుక్రవారం ఢిల్లీలోని థల్ కటోరా స్టేడియంలో ఏఐసీసీ బీసీ సంఘం నేతృత్వంలో 'భాగీదారీ న్యాయ సమ్మేళన్' కార్యక్రమంలో మంత్రులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం తెలంగాణభవన్‌లో మంత్రులు పొన్నం, కొండా సురేఖ, వాకిటి మీడియాతో మాట్లాడారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ బ్రాండ్ అంబాసిడర్ అని.. ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానిక ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆనాడు సొంత పార్టీతోనే పోరాడామని, దమ్ముంటే బీజేపీ రాష్ట్ర నేతలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని సవాల్ విసిరారు.

## నా నాయకుడి మాటలు..

## పోరాటానికి స్ఫూర్తినిచ్చాయి



హైదరాబాద్, జూలై 25, సందేశం టైమ్స్ : తెలంగాణలో కులగణన నిర్వహించడంపై తమను అభినందిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మాట్లాడిన మాటలు తనకు సామాజికన్యాయ లక్ష్యాలను సాధించేదాకా పోరాడే స్ఫూర్తినిచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణన, దానిని విజయవంతంగా పూర్తిచేయడం పట్ల సీఎం రేవంత్‌ను గురువారం ఢిల్లీలో రాహుల్‌గాంధీ అభినందించిన విషయం తెలిసిందే. "తెలంగాణలో కులసర్వే నిర్వహించాలని నేను మొదట రేవంత్‌ను అడిగినప్పుడు.. నాకే కొన్ని సందేహాలున్నాయి. కానీ, నా అంచనాలను అధిగమించి చేశారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదొక మైలురాయి" అని రాహుల్ అన్నారు. ఈ వాఖ్యలపై సీఎం రేవంత్ స్పందిస్తూ.. "నా నాయకుడు చెప్పిన ఈ మాటలు సామాజిక న్యాయ లక్ష్యాలను సాధించే వరకు ఎదురయ్యే అన్ని అడ్డంకులకు వ్యతిరేకంగా పోరాడే స్ఫూర్తినిచ్చాయి" అంటూ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. కాగా, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ ఫైనాన్షియల్ అనలిస్ట్స్ ఆఫ్ ఇండియా (ఇక్ఫై) ఫౌండేషన్ ఫర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారు. ఈ సందర్భంగా క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ తరఫున మోహన్ గురుస్వామి అనే పాలసీ అడ్వైజర్‌కు 'ఎస్.జైపాల్‌రెడ్డి డెమోక్రసీ అవార్డు'ను అందించనున్నారు.

## ఎస్ఏఆర్ డేటాతో పంటల వివరాల నమోదు



హైదరాబాద్,జూలై 25 సందేశం టైమ్స్ : 'రాష్ట్రంలో సాగవుతున్న పంటల వివరాల నమోదులో ఎస్ఏఆర్ డేటాను వినియోగించాలి. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిపాదించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిం చుకోవాలి' అని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఎస్ఏఆర్ డేటా వినియోగానికి సంబంధించిన ప్రాజెక్టుపై మంత్రి తుమ్మల సచివాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సాగవుతున్న పంటల విస్తీర్ణం అంచనా వేయటం ద్వారా రానున్న కాలంలో ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయడానికి వీలుంటుందన్నారు.

## సీఎం రమేశ్‌కు

## 1600 కోట్ల కాంట్రాక్టు..!

హైదరాబాద్, జూలై 25 సందేశం టైమ్స్ :: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకం విషయంలో రేవంత్‌రెడ్డికి మద్దతిచ్చి.. కమీషన్లు ఇప్పించిన బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు క్విడ్‌ప్రోకో కింద రాష్ట్ర ముఖ్యమంత్రి వందల కోట్ల కాంట్రాక్ట్ కట్టబెడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ (టీఆర్‌వీఎసపీ)ను బీఆర్ఎస్ విద్యార్థి విభాగంలో విలీనం చేసిన సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మాట్లాడారు. బీజేపీ ఎంపీకి రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోర్త్‌సిటీలో రూ.1600 కోట్ల విలువైన రోడ్డు కాంట్రాక్టులిస్తుంటే.. రాహుల్‌గాంధీ కళ్లు మూసుకున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంటున్న రేవంత్‌రెడ్డిని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపించారు.

రేవంత్ సర్కార్ అక్రమాలు, అవినీతిని నిరూపించే సాక్ష్యాలను కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చినా ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీల రాజకీయ అక్రమ సంబంధం నిస్సిగ్గుగా నడుస్తోందని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డికి బీజేపీ పెద్దల ఆశీస్సులుంటే ఉండొచ్చు కానీ తెలంగాణ ప్రజల మద్దతు ఏమాత్రం లేదన్నారు. సోనియాగాంధీ తనకు రాసిన లేఖను చదివే తెలివి కూడా రేవంత్‌కు లేదనిపిస్తోందన్నారు. కార్యక్రమానికి రాలేనని లేఖలో ఆమె చెప్పినమాటను అర్థం చేసుకోలేక తనను ప్రశంసించారని, అది ఆస్కార్ అవార్డుతో సమానమంటున్న ఆయనకు ఆస్కార్‌కాదు.. భాస్కార్ అవార్డు ఇవ్వాలని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణలోని యూనివర్సిటీల విద్యార్థుల పోరాట ఫలితంగా.. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గడగడలాడి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలో దళితబిడ్డ సాయిలును రేవంత్‌రెడ్డి పోలీసులు ఎక్కడ అవమానించారో అక్కడే.. ఆయనకు సన్మానంచేసి అధికారులకు ఓ హెచ్చరిక చేశామని కేటీఆర్ వెల్లడించారు.

## నవంబరులో వెయ్యి అంగన్‌వాడీల నిర్మాణం



హైదరాబాద్, జూలై 25 సందేశం టైమ్స్: ఇందిరాగాంధీ జయంతి (నవంబరు 19) నాటికి రాష్ట్రంలో వెయ్యి అంగన్‌వాడీల భవనాలను ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. అదనపు నిధులు అవసరమైతే.. మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సచివాలయంలో అంగన్‌వాడీ కేంద్రాల పని తీరుపై నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన ఆహారం అందించాలని, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కాగా, టీజీపీఎస్సీ ద్వారా సీడీపీవోలుగా ఎంపికైన 23 మందికి సచివాలయంలో మంత్రి సీతక్క నియామక పత్రాలు అందజేశారు.

# వెల్టూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమం



సందేశం టైమ్స్ : సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి జూన్ 25 2025: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం పట్టణ పరిధిలో గల వెల్టూర్ గ్రామంలో ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుంది. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రవీణ. ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు నెరవేరుస్తుంది కాబట్టి ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పడం జరిగింది వారి మాట కు కట్టుబడి ఇండ్లు ఇవ్వడం జరిగింది పేదవారు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అలాగే కార్యకర్తలు సూచించడం జరిగింది. ఈరోజు నాడు ఇండ్ల పట్టాల పంపిణీ జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో వెల్టూర్ గ్రామంలో లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది ఇందులో భాగంగా గ్రామ పంచాయతీ సెక్రటరీ. నవీన్ యాదవ్. కొత్త గొల్ల ప్రభు. తొండ సామేలు. సయ్యద్ అఖిల్. మేతరి బాలయ్య. గొల్ల అంజయ్య. రాజు ఫయాజ్ హరి వెంకటేశం నీటి నరేష్ తలారి జైపాల్ గ్రామస్తులు తదితరులు ఇందులో పాల్గొనడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటారని గొల్ల నవీన్ చెప్పడం జరిగింది. ఇప్పటివరకు ఇచ్చిన హామీలల్లో అన్ని మా యొక్క ప్రభుత్వం పూర్తి చేసుకోవడం జరిగింది అని గొల్ల నవీన్ చెప్పడం జరిగింది.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తన సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 25జులై: నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరియు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేడు మినీ ఆర్వో వాటర్ ప్లాంట్ లను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్లాంట్‌ను నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి తన స్వంత నిధులతో ఏర్పాటు చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై రాజిరెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ ఇప్పటివరకు తాగునీటి సమస్యతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ మినీ ఆర్వో ప్లాంట్ ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం ఇచ్చింది. ఇది విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ఎంతో కీలకంగా మారనుంది" అని అన్నారు.

విద్యార్థులు స్పందిస్తూ

'ఇప్పటివరకు మేము బాటిల్ నీటిపై ఆధారపడాల్సి వచ్చేది. ఇప్పుడు కాలేజీలోనే స్వచ్ఛమైన నీరు లభించడం చాలా సంతోషకరం. ఆవుల రాజిరెడ్డి గారికి ధన్యవాదాలు" అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ "విద్యార్థుల ఆరోగ్యం మరియు భవిష్యత్తు నాకు చాలా ముఖ్యం. ప్రభుత్వంపై ఆధారపడకుండా వ్యక్తిగతంగా చేపట్టిన ఈ చిన్న ప్రయత్నం వారికి ఉపయోగపడితే అదే నాకు పెద్ద ఆనందం. ఇది నా సామాజిక బాధ్యతగా భావిస్తున్నాను" అని అన్నారు. ఈ ప్లాంట్ ద్వారా కళాశాలలో రోజూ వందలాది మంది విద్యార్థులకు శుద్ధి చేసిన తాగునీటి లభ్యత కలగనుంది. ఇదే విధంగా అవసరమున్న ఇతర విద్యా సంస్థల్లో కూడా ఇలాంటి సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నిస్తానని రాజిరెడ్డి తెలిపారు.

# సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్లో 108 అంబులెన్స్ లు తనిఖీలు

## ఆఫీస్ రూమ్ లో జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ హెచ్ ఆర్ హెడ్



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 25జులై: సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్లో 108 అంబులెన్స్ ఆఫీస్ రూమ్ లో జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ హెచ్ ఆర్ హెడ్ కిరణ్ కిషోర్ సార్ రావడం జరిగింది ఇట్టి అసోసియేట్ మీటింగ్ కార్యక్రమంలో భాగంగా ఇట్టి మీటింగ్లో హెచ్ఆర్డి కిరణ్ కిషోర్ సార్ హెచ్ ఆర్ కే రవీందర్ సార్ కూడా రావడం జరిగింది 108 సిబ్బందికి విధి నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా 108 అంబులెన్సును 102 అంబులెన్సును 1962 అంబులెన్సును తనిఖీ చేయడం జరిగింది అంబులెన్స్ లో ఉన్న వైద్య పరికరాలను మరియు మందులను తనిఖీ చేయడం రికార్డులను తనిఖీ చేయడం జరిగింది ప్రజలకు ఇంకా మెరుగైన అంబులెన్స్ సేవలను సర్వీస్ లను అందించాలని తగిన సూచనలు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ హెచ్ హెచ్ఆర్ హెడ్ కిరణ్ కిషోర్ సార్ హెచ్ ఆర్ కే రవీందర్ సార్ కూడా రావడం జరిగింది మరియు ఉమ్మడి మెదక్ జిల్లా షేక్ జాన్ షాహిద్ సార్ 108 ఎఫ్ హెచ్ ఎస్ కోఆర్డినేటర్ షేక్ శాలి హుస్సేన్ సార్ మరియు 102 1962 కోఆర్డినేటర్ కిరణ్ సార్ పాల్గొనడం జరిగింది 108 సిబ్బంది వాళ్ళు పాల్గొనడం జరిగింది.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

## నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 25జులై సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల కేంద్ర పరిధిలోని రైతు వేదికలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపునిండా సన్న బియ్యం పెట్టాలన్న లక్ష్యంతో అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ

గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి కూడా నూతన రేషన్ కార్డులను ఇవ్వలేదని 10 సంవత్సరాల యువతి యువకులకు వివాహం జరిగి వారికి పిల్లలు పుట్టి పెద్దగా అయిన ఇప్పటివరకు రేషన్ కార్డు లను ఇవ్వలేదని కనీసం వారి పిల్లల పేర్లను కూడా రేషన్ కార్డులో చేర్చడానికి కూడా బిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి అవకాశం కల్పించలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ ఒకటిన్నర సంవత్సర కాలంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రేషన్ కార్డులు ప్రజలకు అందించమని మళ్లీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే పేద ప్రజలకు రేషన్ కార్డు లు అందుతున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు

మనూర్ మండలనికి నూతన రేషన్ కార్డులు మొత్తం 324 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని ఇంకా కొంతమంది అప్లై చేసుకున్న వారికి కూడా త్వరలోనే రేషన్ కార్డులు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు రేషన్ కార్డుల పంపిణీ పక్కియ నిరంతరమని వారు అన్నారు

ఈ కార్యక్రమంలో మండల ఉన్నతాధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# బీసీ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలి!



రాంనగర్, జూలై 25సందేశం టైమ్స్ : ప్రస్తుత పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే బీసీ బిల్లును ఆమోదించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఢిల్లీలో ఆయన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి వినతి పత్రం అందజేశారు. బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. విద్య, ఉద్యోగాలలో బీసీలకు అవకాశాలు కల్పించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు జరిగేలా చూడాలని కేంద్ర మంత్రిని కోరినట్లు ఆర్ కృష్ణయ్య తెలిపారు.

# యాదగిరిగుట్ట సత్యదేవుడి వ్రత టికెట్ ధర పెంపు

యాదగిరిగుట్ట, జూలై 25 సందేశం టైమ్స్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సత్యదేవుడి వ్రత టికెట్ ధర పెరిగింది. గతంలో రూ.800 ఉండగా, శుక్రవారం నుంచి కొత్త ధర రూ.1000 అమలులోకి వచ్చింది. ఈ పెంపుతో భక్తులకు అదనంగా శెల్ల, కనుము, స్వామివారి ప్రతిమలు అందజేస్తారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, దేవాదాయ కమిషనర్, ఆలయ ఈవో వెంకట్రావు దంపతులు వేర్వేరుగా టికెట్ కొనుగోలు చేసి వ్రతాలు ఆచరించారు.

# సంపాదకీయం

## అరణ్యవాసంలోనే విప్లవప్రభాతం

విప్లవం ఏమిటి? విప్లవ సాధనకు హింస తప్పనిసరి అని విశ్వసిస్తారు. సాయుధ పోరాటంతో విప్లవాన్ని ముడిపెడతారు. విప్లవానికి తుపాకీ ప్రతీక కాదు. ఒక సమాజంలోని ప్రజలు తమ దుస్తర పరిస్థితులపై తిరుగుబాటు చేసి మౌలిక మార్పులు సాధించుకోవడమే విప్లవం. 1970ల్లో భారతీయ యువత తుపాకీని తిరుగులేని విప్లవ సాధనంగా ఆరాధించేది. కారణమేమిటి? భారతీయ ప్రజాస్వామ్యం ఆర్థిక, సామాజిక సమానత్వాన్ని సాధించకపోవడమే. పైగా కమ్యూనిస్టులు తెలంగాణ విప్లవ మార్గాన్ని విడనాడి పార్లమెంటరీ ప్రజాస్వామ్య మార్గానికి మళ్లారు. నా తరం విద్యార్థులు మార్క్సిజాన్ని, లెనిన్ విప్లవాత్మక కార్యాచరణను అభిమానించేవారు. ఈ ప్రభావాల కారణంగా ఆ నాటి విద్యార్థి లోకం దేశ రాజకీయాల పట్ల తీవ్ర అసంతృప్తితో రగిలిపోతుండేది. 1975 నాటికి మన దేశంలో విప్లవం విజయవంతమవుతుందని విప్లవ కమ్యూనిస్టు పార్టీ నాయకులు పదేపదే ఉద్ఘాటిస్తుండేవారు. అవును, వారి ప్రబోధాలు, ఉద్ఘోషలతో విప్లవం నిజంగానే తుపాకీ గొట్టం ద్వారా వస్తుందని పరిపూర్ణంగా నమ్మేవాళ్లం. మా స్వప్నాలను విప్లవ ఝుంఝు ఊపివేస్తుండేది. ఖమ్మంలో విద్యార్థిగా ఉన్నప్పుడు నాకు ఒక తుపాకీని పంపారు. విప్లవోత్సాహంలో ఉన్న నా మిత్రులు కొంతమంది నడిగూడెంలోని ఒక బ్యాంకులో దోపిడీకి పాల్పడి అరెస్టయ్యారు వారి రాజకీయాలు అంతటితో ముగిశాయి. స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఒకరిని హతమార్చేందుకు నా విప్లవ మిత్రులు పథకం రచించారని తెలిసి నేను వారితో విభేదించాను. విప్లవ కార్యకలాపాలకు దూరంగా ఉన్నాను.మార్క్స్ సిద్ధాంతాన్ని మరింతగా అధ్యయనం చేసేందుకు నేను జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో చేరాను. నా సహచర విద్యార్థులలో అత్యధికులు ఉన్నత, విద్యాధిక వర్గాల వారి విద్యా సంస్థగా పేరుపొందిన (ఢిల్లీలోని) సెయింట్ స్టీఫెన్స్ కళాశాల నుంచి వచ్చినవారే. సుదీర్ఘ చర్చలతో భారతదేశ సమస్యలకు నక్సలైట్ ఉద్యమం పరిష్కారం కాదనే నిర్ణయానికి మేము వచ్చాము. వర్గ సంబంధాలు, వర్గ పోరాటాలను మరింత లోతుగా అధ్యయనం చేయాలని నిర్ణయించుకున్నాం. సామాజిక ఆధిపత్యాలను, సామాన్యుల అస్తిత్వ పోరాటాల తీరుతెన్నులను మరింతగా అర్థం చేసుకునేందుకు తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజల భాగస్వామ్యాన్ని అవగాహన చేసుకోవడంపై నా దృష్టిని కేంద్రీకరించాను. బెంగాల్‌లోని నక్సల్‌బరీ గ్రామంలో ప్రారంభమైన నక్సలైట్ ఉద్యమం వెనుకబడిన ప్రాంతాలు అయిన ఇల్లందు, శ్రీకాకుళం, కరీంనగర్‌లో కొనసాగింది. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో వలె భూములను పేదలకు పంపిణీ చేశారు. అయితే రైతులు పార్లమెంటరీ ప్రజాస్వామ్య రాజకీయాలలో భాగస్వాములయ్యారు. నాటి ప్రధాని ఇందిర తన మితవాద ప్రత్యర్థులను చిత్తుచేసేందుకు భూ సంస్కరణలను ప్రవేశపెట్టారు. దళితుల సంక్షేమానికి అగ్రప్రాధాన్యమిచ్చారు. అదే సామ్యవాదమని ఉధృతంగా ప్రచారం జరిగింది.గ్రామాలలో రైతులు వాణిజ్య పంటలు సాగుచేసి ధనవంతులయ్యారు. వారి జీవనశైలి మారింది. విద్యా సదుపాయాల అభివృద్ధితో గ్రామీణ భారతంలో పార్లమెంటరీ రాజకీయాలకు ఇతోధిక ఆదరణ లభించింది. పరిశ్రమల ప్రైవేటీకరణతో కార్మిక వర్గం సైతం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఆదరించింది. కొత్త సాంకేతికతలు, మేనేజ్‌మెంట్ పద్ధతులతో పట్టణీకరణ విస్తరించింది. మొత్తంమీద భారతీయ సమాజం పెట్టుబడిదారీ విధానాన్ని అంగీకరించింది. నగరాలు, పట్టణాలు, గ్రామాలలో ప్రజల ఆలోచనారీతులు మౌలికంగా మారిపోయాయి. ఆస్తుల ఆర్జనకు, బిడ్డల చదువులకు ప్రాధాన్యం పెరిగింది. మార్క్సిస్టులు బూర్జువా విప్లవంగా పేర్కొనే పెట్టుబడిదారీ అభివృద్ధి విధానం సువ్యవస్థితంగా సుస్థిరమయింది. ఇదిలా వుంటే నక్సలైట్లు తమ పాత విప్లవ విధానాలనే కొనసాగించారు. ఫలితంగా రైతు కూలీల మద్దతును పొందడంలో విఫలమయ్యారు. ఈ కారణంగా వారికి అరణ్యవాసం అనివార్యమయింది. అడవి బిడ్డలు అయిన ఆదివాసీల మద్దతుతో విప్లవ సాధనకు నక్సల్స్ పూనుకున్నారు. ఆదివాసీల చైతన్యశీలత తమ భూములను ఆక్రమించుకున్న మైదాన ప్రాంతాల రైతులు, వడ్డీ వ్యాపారస్తులు, అటవీశాఖ అధికారులకు వ్యతిరేకంగా సంప్రదాయ పద్ధతులలో పోరాడేందుకు పరిమితమయింది. తుపాకులతో నక్సల్స్ చేసే పోరాటాలు గిరిజనుల మన్ననలు పొందలేకపోయాయి. మైదాన ప్రాంతాల నక్సలైట్ నాయకులే అడవులలోనూ ప్రధాన నాయకులుగా కొనసాగారు. అమాయకులు అయిన ఆదివాసీలు తమ ప్రాంతాలలో జరుగుతున్న వినూత్నరీతుల పోరాటాల గురించి తమలో తాము చర్చించుకున్నారు. పోలీసులు నక్సల్స్ ఉద్యమ వివరాలను గురించి ఆదివాసీల నుంచే తెలుసుకున్నారు. నక్సలైట్ ఉద్యమం తమకు అనుకూలమైనదనే వాస్తవం సైతం ఆ అమాయక ఆదివాసీలకు తెలియదు. కొంతమంది ఆదివాసీలను ఇన్ఫార్మర్లు అనే అభియోగంతో నక్సలైట్లు కాల్చివేయడం జరిగింది. అదే సమయంలో నక్సల్స్ సానుభూతిపరులు అనే మిషతో అమాయక అడవి బిడ్డలను పోలీసులు నానా విధాలుగా హింసించడం, వేధించడం జరిగింది.నక్సలైట్ ఉద్యమం పరిపూర్ణ ప్రజా ఉద్యమంగా పరిణమించలేదు. తుపాకీ పట్టిన యువజనులు, రాజ్య వ్యవస్థ భద్రతా బలగాల మధ్య సాయుధ పోరాటంగా మారిపోయింది. నక్సలైట్ ఉద్యమాన్ని శాంతిభద్రతల సమస్యగా ప్రభుత్వం పరిగణించింది. పట్టణాలు, నగరాలలో నక్సల్ ఉద్యమానికి మద్దతునిస్తున్నవారు విప్లవ భావనను ప్రచారం చేస్తూ యువజనులను ఆ ఉద్యమంలో చేరేందుకు ప్రోత్సహించారు. ఇటువంటి రాజకీయ వాతావరణం నుంచి ప్రభవించిందే పౌర హక్కుల ఉద్యమం. పలువురు బుద్ధిజీవులు నక్సలైట్ మేధావులుగా పేరు పొందారు.

# 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాల దత్తత

## మార్గదర్శుల లక్ష్యాన్ని పూర్తి చేయాలి: సీఎస్



అమరావతి, జూలై 25 (సందేశం టైమ్స్)రాష్ట్రంలో ఆగస్టు 15నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేవిధంగా లక్ష్యాన్ని పూర్తిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులను ఆదేశించారు సచివాలయం నుంచి స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్, సిటీ గ్యాస్ పంపిణీ నెట్‌వర్క్ అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, 'ఇప్పటివరకు 6.57లక్షల కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. మిగతా లక్ష్యాన్ని కూడా త్వరగా పూర్తిచేయాలి. నీడ్ అసెస్మెంట్ సర్వేను ఆగస్టు 5లోగా పూర్తి చేయాలి. రాష్ట్రంలో 540 కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను గుర్తించి, ఆయా శాఖలకు పంపాము. వాటిపై జిల్లా అధికారులతో చర్చించి, లక్ష్యసాధనకు చర్యలు తీసుకోవాలి' అన్నారు.

# ఇకపై ఆఫ్‌లైన్‌లోనే డిగ్రీ అడ్మిషన్లు

## కాలేజీలకు ఐదేళ్ల అఫిలియేషన్లకు ఒకే



అమరావతి,జూలై 25 (సందేశం టైమ్స్): ఇకపై డిగ్రీ అడ్మిషన్లను పూర్తిగా ఆఫ్‌లైన్ విధానంలోనే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. విద్యార్థికి అడ్మిషన్ ఇచ్చిన తర్వాత ఆ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే విధానానికి అంగీకారం తెలిపింది. పలు డిమాండ్లపై డిగ్రీ కాలేజీ యాజమాన్యాల ప్రతినిధులతో ఎమ్మెల్సీలు, ఉన్నత విద్యాశాఖ బుధ, గురువారాల్లో నిర్వహించిన చర్చల్లో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. ఎమ్మెల్సీలు వి.చిరంజీవి, రామ్‌గోపాల్‌రెడ్డి, ఆలపాటి రాజా, కె.శ్రీకాంత్.. డిగ్రీ కాలేజీల యాజమాన్యాలతో విద్యాశాఖ కార్యాలయంలో చర్చలు జరిపారు. కార్యదర్శి కోన శశిధర్ కూడా పాల్గొన్నారు. సొసైటీ పేరు మీద లేదా, సొసైటీలోని ఒక సభ్యుని పేరుపై సొంత భవనాలు కలిగి ఉంటే ఐదేళ్ల పాటు అఫిలియేషన్లు జారీచేసేందుకూ అనుమతిచ్చారు. ఒకవేళ సొసైటీ పేరు మీద భవనం లేకపోతే 30ఏళ్ల లీజు అగ్రిమెంట్ ఉండాలి. యాజమాన్యాల వినతి మేకు డిగ్రీ కోర్సులకు కనీస ఫీజు నిర్ణయించాలని, సెప్టెంబరు నుంచి కొత్త ఫీజుల ప్రక్రియ ప్రారంభించాలని నిర్ణయించారు. డిగ్రీలో మేనేజ్‌మెంట్ కోటా రద్దుపై మాత్రం సానుకూలత రాలేదు. ఇకపై ప్రతినెలా విడతల వారీగా పెండింగ్ ఫీజులు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. డిమాండ్లలో 80శాతం పరిష్కరించినందున ఆందోళనలను విరమించుకుంటున్నట్లు డిగ్రీ కాలేజీల సంఘం ప్రతినిధులు రమణాజీ, విజయ్‌భాస్కర్‌రెడ్డి తెలిపారు.


# శరవేగంగా..

## గుణదల-వెదురుపావులూరు వద్ద పనులు విజయవాడ-కాజీపేట మూడోలైన్‌లో అంతర్భాగం



జూలై 25 (సందేశం టైమ్స్)విజయవాడ): విజయవాడ-కాజీపేట థర్డ్‌లైన్ ప్రాజెక్టులో అంతర్భాగంగా గుణదల-వెదురుపావులూరు మధ్య ఎలివేటెడ్ రైల్వేలైన్ అయిన రైల్ ఓవర్ రైల్ (ఆర్‌వోఆర్) ప్రాజెక్టు శరవేగంగా రూపుదిద్దుకుంటోంది. ఏపీ, తెలంగాణను కలుపుతూ నిర్మిస్తున్న ఈ మూడో లైన్‌లో అంతర్భాగంగా విజయవాడ పరిధిలో బైపాస్ రైల్వేలైన్‌ను నిర్మిస్తున్నారు. ఈ లైన్‌లో రెండు ఆర్‌వోఆర్‌లను తలపెట్టారు. విజయవాడ నార్త్ క్యాబిన్ నుంచి రాయనపాడు వరకు ఒక ఆర్‌వోఆర్, విజయవాడ నార్త్ క్యాబిన్ నుంచి గుణదల మీదుగా వెదురుపావులూరు వరకు మరో ఆర్‌వోఆర్ నిర్మిస్తున్నారు. ఇందులో గుణదల-వెదురుపావులూరు మార్గంలో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మొత్తం నాలుగు కిలోమీటర్ల నిడివిలో జరుగుతున్నాయి. విజయవాడ నార్త్ క్యాబిన్ నుంచి గుణదల వరకు మూడోలైన్ పనులు నిర్మించారు. వెదురుపావులూరు సరిహద్దు నుంచి ఆర్‌వోఆర్ అప్రోచ్ పనులు మొదలయ్యాయి. అప్రోచ్‌కు అనుసంధానంగా ఆర్‌వోఆర్ (ఎలివేటెడ్ రైల్వే లైన్) నిర్మాణ పనులు చేపట్టి పిల్లర్లు నిర్మిస్తున్నారు. ఈ ఎలివేటెడ్ రైల్వేలైన్ పనులు వెదురుపావులూరు-ముస్తాబాద పరిధిలో జరుగుతున్నాయి. గుణదల సరిహద్దు, వెదురుపావులూరు నుంచి పొలాల మీదుగా రైల్వే పట్టాలను క్రాస్ చేస్తూ ముస్తాబాద దగ్గర రైల్వేట్రాక్‌కు ఈ ఆర్‌వోఆర్ అనుసంధానమవుతుంది. ఇది 'ఎస్' ఆకారంలో రూపుదిద్దుకుంటోంది. ఆరు నెలల్లో పనులన్నీ పూర్తవుతాయి. ఈ రైల్ మార్గం మొత్తం 219 కిలోమీటర్లు ఉంటుంది. రూ.1,952 కోట్లతో నిర్మిస్తున్న ఈ మార్గం తెలంగాణాలో 184 కిలోమీటర్లు, ఏపీలో 35 కిలోమీటర్లు ఉంది. ఏపీలో చెరువు మాధవరం నుంచి న్యూ వెస్ట్ బ్లాక్ హాట్ క్యాబిన్ వరకు 16.7 కిలోమీటర్ల మేర మూడో లైన్ పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనుల్లో భాగంగా కొంతమేర లైన్, మరికొంత మేర రెండు ఆర్‌వోఆర్‌లను పూర్తి చేయాల్సి ఉంది. విజయవాడ నార్త్ క్యాబిన్ నుంచి రాయనపాడు మార్గంలో నిర్మిస్తున్న ఆర్‌వోఆర్ పనుల్లో ఆశించినంత పురోగతిలో లేదు.

# మీ భూమి పోర్టల్‌కు లాగిన్




విజయనగరం కలెక్టరేటజూలై 25(సందేశం టైమ్స్)భూములకు సంబంధించి 1బీ తీయాలన్నా.. అడంగల్ కావాలన్నా.. ఎఫ్ఎంబీ అవసరం పడినా.. ఆన్‌లైన్ సెంటర్‌కు వెళ్లి నిమిషాల్లో పొందేవారు. ఇప్పుడు అంత ఈజీ కాదు. మీభూమి పోర్టల్ ఓపెన్ చేయాలంటే ముందుగా ఫోన్ నెంబరు నమోదు చేయాలి. తరువాత క్యాప్చ వస్తుంది. ఎంటర్ చేసిన తర్వాత ఫోన్ నెంబరుకు ఓటీపీ వస్తుంది. ఆ తర్వాతే వెబ్‌ల్యాండ్ తెరుచుకుంటుంది. నెట్ వేగం లేకపోయినా పని జరగదు. గ్రామాల్లో ఈ ప్రక్రియంతా జరగడానికి చాలా సమయం తీసుకుంటోంది. దీంతో రైతులు అవస్థలు పడుతున్నారు. మీభూమి పోర్టల్‌కు లాగిన్ ఆప్షన్ పెట్టడంతోనే ఈ కష్టాలు మొదలయ్యాయి. రైతులు తమ భూమి వివరాలను ఇదివరకు ఆన్‌లైన్‌లో మీ భూమి పోర్టల్ ద్వారా ఇంటి వద్దే తెలుసుకునేవారు. ఫోన్‌లో కాని కంప్యూటర్ ద్వారా కాని క్షణంలో తెలుసుకునేవారు. పబ్లిక్ డొమైన్‌లో ఇప్పటివరకూ సులువుగా పని జరిగేది. రైతులు అవసరం వచ్చినప్పుడల్లా భూములకు సంబంధించిన 1బి, అడంగల్, ఎఫ్ఎంబీ తీసుకునేవారు. ఆధార్‌కు 1బి లింకు అయ్యిందా? గ్రామ ఎఫ్ఎంబీ, గ్రామ 1బి తదితర సమాచారం కూడా పొందేవారు. పోర్టల్‌లో భూముల వివరాలు అందుబాటులో ఉండటంతో వారికి కావాల్సిన సయమంలో డౌన్‌లోడ్ చేసుకునేవారు. బ్యాంకు రుణాలు పొందడానికి, ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే సమయంలో వాటిని అందజేసేవారు.

# ఉపాధిలో అవకతవకలు జరిగితే చర్యలు తప్పవు

రాజుపాలెం, జూలై 25 (సందేశం టైమ్స్): జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామని, ఇందు లో ఏవైనా అవకతవకలు జరిగితే చర్యలు తప్పవని డ్వామా ప్రాజెక్టు డైరెక్టరు ఆదిశేషారెడ్డి పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 19వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సమావేశంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టరు మాట్లాడుతూ సామా జిక తనిఖీల్లో 2024-25 మార్చి నెలాఖరు వరకు ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులను సోషల్ ఆడిట్ సిబ్బంది ద్వారా వివరాలు సేకరించి ఇందులో లోటుపాట్లను గుర్తించామన్నారు. రాజుపాలెం మండలానికి సంబంధించి ఈ పథకం ద్వారా రూ.9.35 కోట్లతో పనులు చేపట్టామని అందులో ఉపాధి హామీ కూలీలకు రూ.4కోట్లు, మిగతా రూ.5.35 కోట్లు మెటీరియల్ రూపంలో ఉంటుందన్నారు. గ్రామాల వారీగా లోటుపాట్ల ను గుర్తించి ఏమైనా ఉంటే రికవరీ చేయడం, అంతకు మించి ఉంటే చర్యలు తీసు కోవడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో ఉప ఎంపీపీ నారాయణరెడ్డి, అడిషనల్ పీడీ రామలింగేశ్వర్‌రెడ్డి, జిల్లా విజిలెన్స ఆఫీసరు



జుబేదా, విజయభాస్కర్, డీఆర్‌డీఏ ఏపీడీ వెంకటేశ్వర ప్రసాద్, ఎస్‌పీఎం కోనయ్య, పంచాయతీరాజ్ డీఈ లక్ష్మి నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జీవో నెంబరు 77ను రద్దు చేయాలి




నందికొట్కూరు, జూలై 25(సందేశం టైమ్స్)పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను దూరం చేసే జీవో నెంబర్ 77ను ఎప్పుడు రద్దు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించేందుకు ఆగస్టు 4, 5, 6 తేదీల్లో నంద్యాల నగరంలో రాష్ట్ర తరగతులు నిర్వహిస్తు న్నామని తెలిపారు. రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విదేశీ విశ్వవిద్యాలయాలను దేశంలోకి ఆహ్వానిస్తూ యూనివర్సిటీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రాథమిక పాఠశాలలను మూసివేసే జీవో 19, 20 లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జునైద్‌బాషా, నంద్యాల కార్యదర్శి రాంబాబు, రాష్ట్ర నాయకులు ఆది, రమణ, డివిజన్ నాయకులు జగదీష్, అజయ్, శ్యామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి

సాలూరు రూరల్, జూలై 25(సందేశం టైమ్స్): పాఠశాలకు వెళ్లేందుకు బయలుదేరుతున్న ఉపాధ్యాయుడు గుండెపోటు తో మృతిచెందిన ఘటనసాలూరు మండలం పాలికవలసలో చోటుచేసుకుంది. సాలూరు మండలం పాలిక వలసకు చెందిన కోట బాలకృష్ణ(54) అదే మండలంలోని బర్లికవలస ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడి గా పనిచేస్తున్నారు. ఆయన ఉదయం తన భార్య లక్ష్మితో కలిసి వాకింగ్‌కు వెళ్లి వచ్చారు. అనంతరం ఆయన పాఠశాలకు సిద్ధమయ్యారు. టిఫిన్ చేయడానికి ప్లేటు తీసుకుంటున్న సమయం లో గుండెపోటుతో కుప్పకూలిపోయారు. ఆసుపత్రికి తరలించినప్పటికే ఆయన మృతి చెందారు. ఆయన మృతిపై డీఈవో రాజకుమార్, సీఐటీయూ జిల్లా నేత ఎన్‌వై



నాయుడు, యూటీఎఫ్, ఏపీటీఎఫ్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. మృతుడి భార్య లక్ష్మి సాలూరు బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు.

# పొగాకు నిల్వలను పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తాం



పంగులూరు,జూలై 25(సందేశం టైమ్స్) రైతుల వద్ద నిల్వ ఉన్న నల్లబర్లీ పొగాకును పూర్తిగా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చీరాల ఆర్‌డీవో చంద్రశేఖర్ నాయుడు అన్నారు. మండలంలోని తూర్పుకొప్పెర పాడులోని పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఆర్‌డీవో చంద్రశేఖరనాయుడు సాయంత్రం పరిశీ లించి సిబ్బందితో మాట్లాడారు. అనంతరం పంగులూ రు రెవెన్యూ కార్యాలయ సిబ్బందితో సమావేశమ య్యారు. పొగాకు కొనుగోళ్ల విషయమై స్థానిక విలే కర్లతో మాట్లాడారు. నల్లబర్లీ కొనుగోళ్ల విషయంలో రైతులు, అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో కొనుగోళ్లు చేపడతామన్నారు. తూర్పు కొప్పెరపాడులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్ద గోడౌన్ మూడురోజులకే నిండిందన్నారు. దీంతో శుక్రవారం నుంచి కొనుగోలు కేంద్రాన్ని అద్దంకి మార్కెట్ యార్డ్‌కు మార్చుతున్నట్లు ఆర్డీవో తెలిపారు. రైతులు తాము తరలించే పొగాకు బేళ్లకు సంబంధించి రవాణా ఖర్చులు చెల్లించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా నల్లబర్లీ పొగాకు మొత్తం ప్రభుత్వం తప్పక కొనుగోలు చేస్తుందన్నారు. అనంతరం జాతీయ రహదారి పక్కన ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను ఆర్‌డీవో చంద్రశేఖరనాయుడు పరిశీలించారు. ప్రభుత్వ భూమి ఉన్నచోట తగు సమాచారంతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ సింగారావును ఆదేశించారు. కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాసరావు, ఆర్.ఐ.శ్వేత, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, వీఆర్‌వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకును పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలన్నారు. కొనుగోళ్లలో జాప్యం లేకుండా వేగవంతం చేయాలని సూచించారు. ఇప్పటివరకు 32.5 టన్నుల పొగాకును కొనుగోలు చేశామన్నారు. రైతులు ఎవరూ అందోళన చెందనవసరం లేదన్నారు. ఆయన వెంట తహసీల్దారు శ్రీనివాస్, ఏవో మీరమ్మ, పీఏసీఎస్ సిబ్బంది ఉన్నారు.

# విద్యాహక్కు చట్టం సీట్లకు ఫీజులు ఖరారు



అమరావతిజూలై 25 (సందేశం టైమ్స్)::ప్రైవేటు పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం సీట్లకు ప్రభుత్వం ఫీజులు ఖరారు చేసింది. పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఈ ఉత్తర్వులు జారీచేశారు. ప్రైవేటు పాఠశాలల్లోని మౌలిక వసతుల ఆధారంగా స్టార్ రేటింగ్ ఇచ్చారు. ఒక స్టార్‌లో ఉన్న పాఠశాలలకు రూ.8500, రెండు స్టార్లు ఉంటే రూ.10వేలు, మూడు స్టార్లు ఉంటే రూ.11,500, నాలుగు స్టార్లు ఉంటే రూ.13వేలు, ఐదు స్టార్లు ఉంటే రూ.14,500 ఫీజు అని ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రంలోని ఒక్క ప్రైవేటు పాఠశాలకు కూడా ఫైవ్ స్టార్ రేటింగ్ లేదు. అందువల్ల గరిష్ఠంగా రూ.13వేల ఫీజు వర్తిస్తుంది. ఈ నగదును ప్రభుత్వం తల్లికి వందనం నిధుల నుంచి నేరుగా పాఠశాలలకు చెల్లిస్తుంది.

# ఏపీలో త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

విజయవాడ:జూలై 25 (సందేశం టైమ్స్)బందర్ రోడ్డులో ఇవాళ త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. బందర్ రోడ్డు సమీపంలో నిర్మాణంలో ఉన్న షాపింగ్ మాల్ గడ్డర్లు కుప్పకూలాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఎవ్వరూ లేకపోవవడంతో పెను ప్రమాదం తప్పింది. సమీపంలోని రోడ్డుపై భారీ ఐరన్ గడ్డర్లు పడిపోయాయి. కార్మికులు పని ముగించుకొని ఇళ్లకు వెళ్లిన సమయంలో ఐరన్ గడ్డర్లు కూలిపోయాయి. పక్కనే ఉన్న బిల్డింగ్స్, రోడ్డుపై



గడ్డర్లు కుప్పకూలాయి. షెడ్ నిర్మాణం కోసం ఐరన్ గడ్డర్లతో ఫిల్లర్లు ఏర్పాటు చేశారు. రెండు ఫిల్లర్లతో పాటు షెడ్ కుప్పకూలింది. ఎలాంటి ప్రాణనష్టం లేకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# ఇంటి నుంచి బయలుదేరిన పది నిమిషాల్లోనే..



రాజాం రూరల్‌జూలై 25(సందేశం టైమ్స్): డ్యూటీకి వెళ్లొ స్తానని భార్యకు చెప్పి ఇంటి నుంచి బయలుదేరిన పది నిమిషాల్లోనే ఓ వ్యక్తి మృత్యుఒడికి చేరాడు. ఈ ఘటన మండల పరిధిలోని పొగిరి గ్రామంలో గురువారం చోటుచే సుకుంది. పొగిరి గ్రామానికి చెందిన శాసపు రమణ(59) అంతకాపల్లి సమీపంలోని ఓ గ్యాస్ ఏజెన్సీలో పనిచేస్తున్నారు. ఎప్పటిలాగే గురువారం ఉదయం 7.30 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై పొగిరి గ్రామంలోని తన ఇంటి నుంచి బయలుదేరిన రమణ.. పొగిరి జంక్షన్‌లోని పీహెచ్‌సీ సమీపానికి చేరుకునేసరికి ఒక్కసారిగా కళ్లు తిరగడంతో ఉన్నఫలంగా వాహనం పైనుంచి రోడ్డుపై పడిపోయారు. తల కు తీవ్రమైన గాయమైన రమణను అక్కడివారంతా క్షణాల్లో చేతులతో మోసు కుంటూ ఎదురుగా ఉన్న పీహెచ్‌సీకి తరలించారు. అక్కడి నుంచి 108 వాహ నంలో రాజాంలోని సామాజిక ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే రమణ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో పొగిరి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుడి కుమారుడు చిరంజీవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజాం టౌన్ సీఐ కె.అశోక్‌కుమార్ కేసు నమోదు చేశారు.

# టౌన్‌హాల్ నిర్మాణానికి స్థలం పరిశీలన

అద్దంకి,జూలై 25 (సందేశం టైమ్స్)అద్దంకి పట్టణంలో ఎట్టకేలకు టౌన్‌హాల్ నిర్మాణానికి అడుగులు ముందుకు పడుతున్నాయి. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విజ్ఞప్తి మేరకు ఆదాని కంపెనీ సహకారంతో సుమారు రూ.3.5 కోట్లతో భవానిసెంటర్‌లోని పాత రీడింగ్ రూమ్ స్థలంలో టౌన్ హాల్ నిర్మాణా నికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే ఆదానీ కంపెనీ ప్రతినిధులు స్థలాన్ని పరిశీలించారు. సుమారు 17 సెంట్ల స్థలంలో టౌన్‌హాల్ నిర్మాణం చేయనున్నారు. దీంతో ఇప్పటి వరకు నిరుపయోగంగా ఉన్న పాత రీడింగ్ స్థలం వినియోగం లోకి రావడంతో పాటు పలు రకాల



కార్యక్రమాలకు టౌన్‌హాల్ అందుబాటులోకి రానుంది. ప్రధానంగా పౌరాణిక కళా కారులకు పుట్టినిల్లుగా ఉన్న అద్దంకిలో ప్రదర్శన లకు సరైన వేదిక లేక ఇబ్బంది పడుతున్నారు. అదేసమయంలో స్వచ్ఛంధ సంస్థలు, సేవాసంస్థలు, సాంస్కృతిక సంస్థలు కూడా కార్యక్రమాలు ఏదో ఒక ప్రాంతంలో నిర్వహించుకోవాల్సి వస్తుంది.

# రూ.60లక్షలు చెల్లిస్తేనే భూములు అప్పగిస్తాం..



ఊటూర్, జూలై 25(సందేశం టైమ్స్) నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టులో భూములను కోల్పోతున్న రైతు కుటుంబాలకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని, ఎకరాకు రూ. 60లక్షలు పరిహారం చెల్లించాలని భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు మోటార్ గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని గాంధీనగర్‌లో భూనిర్వాసితులు ప్రభుత్వ చర్యలకు నిరసనగా జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ప్రతిజ్ఞ చేశారు. భూములు కోల్పోయిన రైతులకు భూముల బేసిక్ ధరను నిర్ణయించేందుకు తక్షణమే కమిషన్ ఏర్పాటు చేయాలని, 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వం బలవంతపు భూ సేకరణను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. దంతన్‌పల్లి శివారులో ఎకరా భూమి రూ.40 లక్షల నుంచి రూ. 60 లక్షలు వెచ్చిస్తే గాని దొరకని పరిస్థితి ఉందని అలాంటిది ప్రభుత్వం ప్రాజెక్టులో భూ ములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ.14 లక్షలు మాత్రమే చెల్లించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. %ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు తమ తాతలు, ముత్తాతల కాలం నుంచి వ్యవసాయమే జీవనాధారంగా ఉన్నామని, ప్రాజెక్టులో భూములు కోల్పోతే జీవనం ఏ విధంగా సాగించాలో ప్రభుత్వమే చెప్పాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరిలు స్పందించి భూ నిర్వాసితులకు తగిన పరిహారంతోపాటు ఇంటికో ఉ ద్యోగ అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం దిగివచ్చి తమ న్యాయమైన డిమాండ్లను ప రిషరించే వరకు అధికారులను తమ వ్యవసాయ భూ ముల్లో అడుగు పెట్టనీయమని హెచ్చరించారు.

# కెమెరాకు చిక్కిన చిరుత



హైదరాబాద్: జూలై 25(సందేశం టైమ్స్)మంచిరేవుల గ్రే హౌండ్స్ పక్కనే ఉన్న చిలుకూరు మృగవని పార్కులో చిరుత సంచరిస్తున్నట్లు నిర్ధారణ అయింది. అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన కెమెరాలో చిరుతజాడ కనిపించింది. 15 రోజులుగా చిరుతపులి సంచారం నేపథ్యంలో అధికారులు ఈ కెమెరాలను ఏర్పాటు చేశారు. చిరుతను పట్టుకునేందుకు అధికారులు జింకల పార్కులో రెండు బోన్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. %అలాగే, మంచిరేవుల-మొయినాబాద్( పాత రోడ్డులోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పార్కును ఆనుకుని ఉన్న పాత రోడ్డులో సంచరిస్తున్నట్లుగా చిరుతపులి కెమెరాకు చిక్కింది. రోడ్డు దాటుతూ ఫారెస్ట్ శాఖకు చెందిన స్థలంలోకి వెళ్లింది. ఈ రోడ్డుని గతంలో జనాలు ఉ పయోగించే వారు. ఔటర్ సర్వీసు రోడ్డు వచ్చిన తర్వాత జన సంచారం లేకుండా పోయింది. ఇప్పుడు ఇదే రోడ్డులో చిరుత కనిపించింది. ఆ చిరుత బోనులో ఎప్పుడు చిక్కుతుందా అని ఫారెస్టు శాఖ అధికారులు వేచి చూస్తున్నారు.

# అప్పులు తీర్చలేక ఇద్దరు రైతుల ఆత్మహత్య



వలిగొండ, కాటారం జూలై 25(సందేశం టైమ్స్)ఎన్నో ఆశల తో అప్పులు తెచ్చి సాగు చేసిన పంటలు సరైన దిగుబడులు రాక దిక్కుతోచని స్థితిలో ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కంచనపల్లికి చెందిన వడ్డెబోయిన మీన య్య (60) పత్తి సాగు చేయగా సరైన దిగుబడి రాకపోవడం, అప్పులు తీర్చే మార్గం లేక పొలంలో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.అలాగే, భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చింతకానికి చెందిన గోల్కొండ పోచం(64) పత్తి, మిర్చి సాగు చేయగా సరైన దిగుబడులు రాలేదు. దీంతో అప్పు ఎలా తీర్చాలన్న బెంగతో బుధవారం పురుగు మందు తాగాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం చనిపోయాడు.

# ట్రాఫిక్ డీసీపీ డ్రంకెన్ డ్యూటీ !

**కార్యాలయంలోనే మద్యపానం, వాంతులు**

**హైదరాబాద్‌లో చర్చనీయాంశంగా మారిన అధికారి ప్రవర్తన**

**విషయం బయటికి రావడంతో అంతర్గత విచారణకు ఆదేశం**

హైదరాబాద్ సిటీ జూలై 25 (సందేశం టైమ్స్త్)మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వారిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు పెట్టి బుద్ధి చెప్పాల్సిన ఓ ట్రాఫిక్ డీసీపీ డ్రంకెన్ డ్యూటీ చేస్తున్నారు. అర్థం కాలేదా..? విధి నిర్వహణలో ఉన్నప్పుడే మద్యం తాగేస్తున్నారు. అది కూడా తన అధికారిక కార్యాలయంలోనే పెగ్గు మీద పెగ్గు కొట్టేస్తున్నారు. ఇలా పూటుగా మద్యం తాగి తన కార్యాలయంలోనే వాంతులు చేసుకోవడంతో హైదరాబాద్‌లోని అతి పెద్ద కమిషనరేట్‌లో ఉన్నతాధికారిగా ఉన్న సదరు ట్రాఫిక్ డీసీపీ బాగోతం బయటకు పొక్కింది. సదరు అధికారి వారం క్రితం తన కార్యాలయంలో మద్యం తాగి వాంతులు చేసుకోగా దానిని శు భ్రం చేసేందుకు కింది స్థాయి సిబ్బంది నానావస్థలు పడ్డారట. ఈ విషయం బయటకు రావడంతో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.డీసీపీ స్థాయి అధికారి ఇలా ప్రవర్తించడం ఏంటని ? పోలీసు వర్గాలే విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. సదరు



డీసీపీ తీరుపై కొందరు బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. మరోపక్క, విషయం సోషల్ మీడియాకు ఎక్కడంతో అప్రమత్తమైన అధికారులు సదరు ట్రాఫిక్ డీసీపీపై అంతర్గత విచారణకు ఆదేశించినట్టు తెలిసింది. శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. కాగా, సదరు డీసీపీ కార్యాలయంలోనే మద్యం సేవిస్తున్నాడని ఉ న్నతాధికారులకు గతంలోని కొందరు మౌఖికంగా ఫిర్యాదులు చేసినట్టు సమాచారం.

# కల్తీ కల్లు ఘటనలో మరొకరి మృతి



హైదరాబాద్ సిటీ, కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 25(సందేశం టైమ్స్)కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో మరొకరు మరణించారు. ఆడెపు విజయ్(35) నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. పోలీసుల కథనం ప్రకారం.. జూలై6న రాత్రి ఇందిరానగర్ కల్లు దుకాణంలో కల్లు సేవించిన ఆడెపు విజయ్.. వికారం, వాంతులతో బాధపడుతూ మరుసటి రోజు ప్రతిమ ఆస్పత్రిలో చేరాడు.విజయ్‌ను జూలై 8న గాంధీ ఆస్పత్రికి అక్కడి నుంచి 9న నిమ్స్‌కు తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న విజయ్.. బుధవారం అర్ధరాత్రి ప్రాణాలు కోల్పోయాడు. విజయ్ భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, ఆడెపు విజయ్ మరణంతో కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో మృతుల సంఖ్య 13కు పెరిగింది. అయితే, ఇందులో 10 మంది మరణాలనే పోలీసులు ధ్రువీకరిస్తున్నారు.

# శ్రీరస్తు.. శుభమస్తు..



జూలై 25 (సందేశం టైమ్స్)శ్రావణం శుభ ముహూర్తాలను మోసుకొచ్చింది. వివాహ సందడి మొదలైంది. రెండు నెలలు జేష్ట, ఆషాఢ మాసాల్లో శుభముహూర్తాలు లేకపోవడంతో శ్రావణం కోసం ఎదురుచూసిన జంటల్లో సందడిగా నెలకొంది. శ్రావణమాసం మొత్తంగా బలమైన ముహూర్తాలు ఉన్నాయి. తర్వాత మళ్లీ కార్తీక మాసంలో మంచి ముహూర్తాలు ఉ న్నట్లు పండితులు చెబుతున్నారు. తర్వాత మళ్లీ 2026 ఫిబ్రవరి మాఘ మాసంలోనే మంచి ముహూర్తాలు వస్తాయని పేర్కొంటున్నారు. దీంతో జిల్లాలో శ్రావణంలోనే పెళ్లిళ్లు ఎక్కువగా జరుపుకోవడానికి కుటుంబాలు సిద్ధమయ్యాయి. ఈనెల 25 నుంచి శ్రావణమాసం ప్రారంభం కావడంతోనే మంచి ముహూర్తాలు వస్తున్నాయి. ఈనెలలో 27,30, 31, ఆగస్టులో 1,3,4,7,8,9,10,11,13,14,15,17,18,20 తేదీల్లో మంచి ముహూర్తాలు ఉండడంతో ఎక్కువ పెళ్లిళ్లు జరపడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీంతో పాటు గృహప్రవేశాలు, పిల్లలకు కేశఖండనలు, ఉపనయనాలు, నిశ్చితార్థం, ఇతర వ్యాపార సంబంధమైన కార్యక్రమాలకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆగస్టు 24 నుంచి భాద్రపద మాసం ప్రారంభం అవుతుండటంతో శుభకార్యాలు నిర్వహించరు. ఆశ్వయుజ, కార్తీక మాసాల వరకు ఆగాల్సిందే. జిల్లాలో పెండ్లి సందడి మొదలైంది. ఇప్పటికే ఫంక్షన్‌హాళ్ల నుంచి మొదలుకొని క్యాటరింగ్, కల్యాణ మండపాలు, బ్యాండ్ మేళాలు, పురోహితుల వరకు బుకింగ్‌లు జరిగిపోతున్నాయి. అభరణాలు, వస్త్రాల దుకాణాల్లో పెళ్లి సందడి మొదలైంది. మరోవైపు హంగామా... ఆర్భాటాలు... మూడు ముళ్ల బంధం.. మూడు తరాలు చెప్పుకునే విధంగా ఖర్చుకు వెనుకాడడం లేదు. ఎట్రాక్షన్ కోసం పాత కాలపు సంప్రదాయాలను చూపుతున్నారు. ప్రత్యేకతను చాటుకోవడానికి వివాహ వేడుకల్లో కొత్తకొత్త అంశాలు చేరుస్తున్నారు

# సబిల్ హత్య కేసులో వెలుగులోకి సంచలన విషయాలు





మెదక్ జిల్లా: జూలై 25 (సందేశం టైమ్స్) ప్రేమపేరుతో దగ్గరై... యువతిని బ్లాక్‌మెయిల్ చేసిన ఓ యువకుడిని దారుణంగా హత్యచేశారు. హైదరాబాద్ బేగంపేటకు చెందిన సబిల్ హత్య కేసును మెదక్ జిల్లా పోలీసులుఛేదించారు. ఇవాళ ఈకేసుకి సంబంధించిన వివరాలను మీడియాకు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ వెల్లడించారు. శివ్వంపేట మండలం మగ్ధంపూర్‌లో ఈనెల(జులై) 21వ తేదీన సాబిల్ హత్య జరిగింది. బోరబండలో ఓ గ్యారేజీలో పనిచేస్తున్నాడు సబిల్.తాను పని చేసే గ్యారేజీ ఓనర్ కూతురుని ప్రేమించాడు సబిల్. ఫొటోలు చూపించి తనను పెళ్లి చేసుకోవాలని యువతి కుటుంబాన్ని బ్లాక్ మెయిల్ చేశాడు సబిల్. పెళ్లి చేయకపోతే ఫొటోలు సోషల్ మీడియాలో పోస్టు చేస్తానని బెదిరింపులకి దిగాడు సబిల్. మాట్లాడుదామని చెప్పి సబిల్‌ను మగ్ధంపూర్‌కు యువతి బంధువులు అప్సర్, సంతోష్ తీసుకువచ్చారు. ఫొటోలు ఫోన్‌లో నుంచి డిలీట్ చేయాలని సబిల్‌ని యువతి బంధువులు అప్సర్, సంతోష్ కోరగా.. అందుకు నిరాకరించాడు సబిల్. దాంతో సబిల్‌ను హత్య చేశారు యువతి బంధువులు అప్సర్, సంతోష్. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించినట్లు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు.

# మహిళా సంఘాలు వ్యాపారంలో రాణించాలి

బోయినపల్లి, జూలై 25(సందేశం టైమ్స్) ఇందిరా మహి ళాశక్తి పథకం కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ద్వారా మహిళల సంఘాలు ఆర్థిక పురోగతి సాధించడం తోపాటు రైతులకు ఉత్తమ సేవలు అందించాలని చొప్ప దండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. ఇందిరా మహిళా ద్వారా బోయినపల్లి మం డలం కేంద్రంలో ధరిత్రి మహిళా సమాఖ్య అలాగే విలా సాగర్ గ్రామంలో విలాసాగర్ గ్రామైక్య సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన ఎరువుల, విత్తనాల దుకాణాలను చొప్పదం డి ఎమ్మెల్యే, కలెక్టర్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహి ళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డెయిరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయంఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. అనంత రం కలెక్టర్ మాట్లాడారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్‌మిల్లులు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. రైతన్నలకు ఉత్తమ సేవలు అందించేలా మహిళా సంఘాలకు ఎరువులు, పురుగు మం దుల దుకాణాలు ఏర్పాటుచేసుకునే అవకాశం కల్పించామని తెలి పారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే 3 దుకాణాలు ప్రారంభించామని వివరించారు. ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడిం చారు. మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.



# క్రీడావార్తలు



## ఆర్‌సీబీ కెఎస్‌సీఏలపై చర్యలకు సిద్ధం



బెంగళూరు : బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటపై హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ మైకేల్ కున్హా కమిషన్ ఇచ్చిన నివేదికకు కర్ణాటక మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కమిషన్ సూచించిన విధంగా ఆర్‌సీబీ అనుబంధ డీఎన్‌ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం, ఆ సంఘం అధ్యక్షుడు రఘురాంభట్, మాజీ అధ్యక్షుడు ఎ.శంకర్, మాజీ కోశాధికారి జయరాం, ఉపాధ్యక్షుడు ఈఎస్ రాజేష్ మెనన్, డాక్టర్ వెంకట వర్ధన్‌లపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

## పీవీ సింధును చిత్తు చేయడం ద్వారా తన కెరీర్‌లో అతి పెద్ద విజయం




చాంగ్జౌ: యువ షట్లర్ ఉన్నతి హుడా పెను సంచలనం సృష్టించింది. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధును చిత్తు చేయడం ద్వారా తన కెరీర్‌లో అతి పెద్ద విజయం సాధించింది. చైనా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఇందుకు వేదికైంది. ఇక..సాత్విక్ జోడీ కూడా క్వార్టర్‌ఫైనల్ చేరగా, హెచ్‌ఎస ప్రణయ్ ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించాడు. గురువారం జరిగిన ప్రీక్వార్టర్ ఫైనల్లో 17 ఏళ్ల ఉన్నతి ఒక గేమ్ కోల్పోయినా వదలకుండా పోరాడి 21-16, 19-21, 21-13తో సింధును ఇంటిదారి పట్టించింది. ఓ అంతర్జాతీయ టోర్నమెంట్‌లో సహచర భారత క్రీడాకారిణి చేతిలో ఓడిపోవడం ఏడేళ్లలో సింధుకిదే తొలిసారి. హుడా క్వార్టర్‌ఫైనల్లో జపాన్‌కు చెందిన మూడో సీడ్ అకానె యమగూచిని ఢీకొంటుంది. పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ షెట్టి 21-19, 21-19తో ఎనిమిదో సీడ్ ఇండోనేసియా జంట లియో రోలీ/బగాస్ మౌలానాపై గెలుపొంది రౌండ్ -8కి చేరింది. సింగిల్స్ రెండో రౌండ్‌లో ప్రణయ్ 21-18, 15-21, 8-21 ఆరో సీడ్ చౌ టీన్ చెన్ (తైపీ) చేతిలో పోరాడి ఓడాడు.

## నటుడితో వీనస్ ఎంగేజ్‌మెంట్



వాషింగ్టన్: ఇట లీకి చెందిన నటుడు, రచయిత, దర్శకుడు ఆంద్రియా ప్రెటీ (37)తో తనకు నిశ్చితార్థం జరిగినట్టు వెటరన్ టెన్నిస్ స్టార్ వీనస్ విలియ మ్స్ వెల్లడించింది. 16 నెలలుగా ఒక్క టోర్నమెంట్ కూడా ఆడని 45 ఏళ్ల వీనస్ వాషింగ్టన్ డీసీ టోర్నీ బరిలో దిగింది. తొలి రౌండ్‌లో విజయం సాధించిన ఆమె..డబ్ల్యూటీఏ టూర్ మ్యాచ్ నెగ్గిన రెండో అతిపెద్ద వయస్సు క్రీడాకారిణిగా నిలిచింది.

## వచ్చే ఏడాది ఇంగ్లండ్‌లో పర్యటన



మాంచెస్టర్: ప్రస్తుతం ఐదు టెస్టుల సిరీసలో బిజీగా ఉన్న టీమిండియా వచ్చే ఏడాది కూడా ఇంగ్లండ్‌కు రానుంది. 2026, జూలై 1 నుంచి 19 వరకు ఇరు జట్ల మధ్య ఐదు టీ20, మూడు వన్డేల సిరీసలు జరుగుతాయని ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈ సీబీ) వెల్లడించింది. అలాగే భారత మహిళల జట్టు కూడా మూడు టీ20ల సిరీస్, ఏకైక టెస్టు కోసం మరోసారి పర్యటించనుంది. మే 28 నుంచి జూన్ 1 వరకు ఇంగ్లండ్ మహిళల జట్టుతో పొట్టి ఫార్మాట్‌లో తలపడనుండగా, జూలై 10 నుంచి లార్డ్స్‌లో తొలిసారిగా మహిళల టెస్టు జరుగనుంది.

## బజ్‌బాల్ షో




మాంచెస్టర్: ఐదు టెస్టుల సిరీసలో తొలిసారిగా ఇంగ్లండ్ తమ బజ్‌బాల్ ఆటను రుచి చూపించింది. బౌలింగ్‌కు సహకరిస్తున్న పిచ్‌పై ఓపెనర్లు డకెట్ (100 బంతుల్లో 13 ఫోర్లతో 94), క్రాలే (113 బంతుల్లో 13 ఫోర్లు, సిక్స్‌తో 84) వన్డే తరహాలో చెలరేగారు. దీంతో దాదాపు ఐదు పరుగుల రన్‌రేట్‌తో ఆతిథ్య జట్టు స్కోరు దూసుకెళ్లింది. ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగిన ఇంగ్లండ్.. గురువారం రెండో రోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 46 ఓవర్లలో 225/2 స్కోరు సాధించింది. జడేజా, అన్షుల్‌కు ఒ క్కో వికెట్ దక్కింది. ప్రస్తుతం 133 పరుగులు వెనుకబడి ఉండగా క్రీజులో పోప్ (20 బ్యాటింగ్), రూట్ (11 బ్యాటింగ్) ఉన్నారు. అంతకుముందు భారత్ తొ లి ఇన్నింగ్స్‌లో 358 పరుగులు చేసింది. పంత్ (54), శార్దూల్ (41), సుందర్ (27) రాణించారు. స్టోక్స్‌కు ఐదు, ఆర్చర్‌కు మూడు వికెట్లు దక్కాయి. చెలరేగిన స్టోక్స్, ఆర్చర్: రెండో రోజు ఆటలో ఇంగ్లండ్ కెప్టెన్ స్టోక్స్ ఐదు వికెట్లకు తోడు ఆర్చర్ చెలరేగి భారత్‌ను ఎక్కువ సేపు క్రీజులో నిలువనీయలేదు. దీంతో 264/4 ఓవర్‌నైట్ స్కోరుతో తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ మరో 94 పరుగులకు మిగిలిన ఆరు వికెట్లను కోల్పోయింది. తొలి సెషన్ రెండో ఓవర్‌లోనే జడేజా (20)ను ఆర్చర్ వెనక్కి పంపినా.. శార్దూల్‌కు సుందర్ సహకరించాడు. అయితే ఓ ఊరించే బంతికి శార్దూల్‌ను స్టోక్స్ అవుట్ చేయడంతో ఆరో వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కాసేపటికే వర్షం కారణంగా ముందుగానే లంచ్ బ్రేక్‌కు వెళ్లారు. విరామం తర్వాత సుందర్, అన్షుల్ వికెట్లను ఒకే ఓవర్‌లో పడగొట్టిన స్టోక్స్ ఎనిమిదేళ్ల తర్వాత ఐదు వికెట్ల ఫీట్‌ను సాధించాడు. అటు పంత్.. ఆర్చర్ అద్భుత బంతికి బౌల్డయి తన పోరాటాన్ని ముగించాడు. కాసేపటికే బుమ్రా (4)ను సైతం ఆర్చర్ అవుట్ చేసి భారత్ ఇన్నింగ్స్‌కు తెరదించా డు. 21 పరుగుల వ్యవధిలోనే గిల్ సేన చివరి నాలుగు వికెట్లు కోల్పోయింది.ఓపెనర్ల జోరు: రెండో సెషన్ మధ్యలో తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ దూకుడే లక్ష్యంగా ముందుకు సాగిం ది. ఓపెనర్లు డకెట్, క్రాలే ధాటికి భారత పేస్ త్రయం బుమ్రా, అన్షుల్, సిరాజ్ ప్రభావం చూపలేదు. దీంతో టీ బ్రేక్ సమయానికి 14 ఓవర్లలోనే 77 పరుగులు సాధించింది. డకెట్‌కు తోడు..అటు ఆరంభంలో తడబడిన క్రాలే కూడా లయ అందుకోవడంతో వికెట్ కోల్పోకుండానే ఆతిథ్య జట్టు ఈ సెషన్‌ను ముగించింది. ఇక ఆఖరి సెషన్‌లో ఏకంగా 148 పరుగులు చేరాయి. జడేజా తొలి ఓవర్‌లోనే క్రాలే 6,4తో 15 రన్స్ రాబట్టాడు. ఇలా ఇద్దరూ అలవోకగా బౌండరీలు బాదేయడంతో 29వ ఓవర్‌లోనే స్కోరు 150 దా టింది. అయితే భారత్ ఎదురుచూపులకు జడేజా తెరదిం చుతూ 32వ ఓవర్‌లో క్రాలేను అవుట్ చేశాడు. అప్పటికే తొలి వికెట్‌కు 166 పరుగులు జత చేరడం విశేషం. ఆ తర్వాత శతకానికి అతి చేరువలో ఉన్న డకెట్‌ను అరంగేట్ర పేసర్ అన్షుల్ అవుట్ చేశాడు. అయితే పోప్, రూట్ జాగ్రత్తగా ఆడుతూ వికెట్‌ను కోల్పోకుండా ఆటను ముగించారు.

## ఫైనల్లో హంపి



బటూమి (జార్జియా): ఎన్నో ఏళ్లుగా ఊరిస్తున్న మహిళల చెస్ వరల్డ్‌కప్ భారత్‌కు దక్కడం ఖాయమైంది. తెలుగు క్రీడాకారిణి కోనేరు హంపి అద్భుత విజయంతో ఫైనల్‌కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన హోరాహోరీగా సాగిన సెమీస్‌లో హంపి 5-3తో చైనా జీఎం లీ టింగ్జీని ఓడించింది. అంతకుముందు జరిగిన రెండు క్లాసిక్ గేమ్‌లు 1-1తో డ్రా అయ్యాయి. ఇక టైబ్రేక్‌లో 15 నిమిషాల తొలి రెండు ర్యాపిడ్ గేమ్‌లు టై అయ్యాయి. ఆ తర్వాత జరిగిన 10 నిమిషాల ర్యాపిడ్ గేముల్లోని తొలి పోరులో టింగ్జీ గెలిచింది. మిడిల్ గేమ్‌లో పాన్‌ను చేజార్చుకొన్న కోనేరు.. ఎండ్ గేమ్‌లో ఇబ్బందుల్లో పడింది. దీంతో రెండో గేమ్‌ను డ్రా చేసుకుంటే చాలు...లీ ఫైనల్‌కు చేరుతుంది. అందుకు తగ్గట్టుగానే టింగ్జీ బోర్డుపై పట్టుబిగించింది. గేమ్ దాదాపుగా డ్రాకు చేరువైంది. కానీ, పట్టువదలకుండా పోరాడిన హంపి.. ఆ గేమ్‌ను గెలిచి 3-3తో సమం చేసింది. ఆ తర్వాత జరిగిన మూడో సెట్‌లోని రెండు బ్లిట్జ్ గేముల్లో భారత జీఎం పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. తొలి గేమ్‌లో తెల్లపావులతో ఆడిన హంపి.. లీని చిత్తు చేసింది. ఇక రెండో గేమ్‌ను డ్రా చేసుకొంటే హంపి ఫైనల్ చేరినట్టే. కానీ, సాంకేతికంగా మెరుగైన స్థితిలో ఉన్న కోనేరు.. టింగ్జీ ఆటకట్టించింది. దీంతో ఫైనల్ బెర్త్ దక్కించుకున్న హంపి..టీనేజ్ ఐఎం దివ్య దేశ్‌ముఖ్‌తో అమీతుమీకి సిద్ధమైంది. బుధవారం నాటి పోరులో నెగ్గిన దివ్య ఫైనల్‌కు చేరిన సంగతి తెలిసిందే. ఫైనల్ శనివారం నుంచి జరుగుతుంది.

## యూఏఈలో ఆసియా కప్



న్యూఢిల్లీ: ఇండో-పాక్ హైవోల్టేజ్ మ్యాచ్‌కు మరోసారి రంగం సిద్ధమైంది. బీసీసీఐ ఆధ్వర్యంలో యూఏఈ వేదికగా ఆసియా కప్ టీ20 టోర్నీని నిర్వహించేందుకు ఉన్న అడ్డంకులు తొలగినట్టు ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వర్గాలు తెలిపాయి. సెప్టెంబరులో టోర్నీని షెడ్యూల్ చేసే అవకాశాలున్నా.. అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఢాకాలో గురువారం జరిగిన ఏసీసీ ఏజీఎకు బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వర్చువల్‌గా హాజరయ్యాడు. 'యూఏఈలో నిర్వహించే ఆసియా కప్‌నకు బీసీసీఐ ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్ తమ మ్యాచ్‌లన్నీ దుబాయ్‌లో ఆడే అవకాశాలున్నాయి. షెడ్యూల్ విషయంలో చర్చలు జరుగుతున్నాయ'ని ఏసీసీ వర్గాలు తెలిపాయి.

## రిషబ్ పంత్ గాయం పట్ల స్పందించిన సాయి సుదర్శన్..అభిమానుల ఆందోళన




ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో నాలుగో టెస్ట్ తొలి రోజు ఉత్కంఠభరితంగా ముగిసింది. ఈ మ్యాచులో కలచివేస్తున్న విషయం ఏంటంటే రిషబ్ పంత్ గాయంపై వచ్చిన అప్‌డేట్. యువ బ్యాట్స్‌మన్ సాయి సుదర్శన్ దీనిపై కీలక వ్యాఖ్యలు చేయడంతో భారత అభిమానుల్లో ఆందోళన మొదలైంది. ఆటలో పంత్ కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, గాయం కారణంగా అతడి లభ్యతపై సందిగ్ధత నెలకొంది. ఈ నేపథ్యంలో మ్యాచ్ కంటే ప్రస్తుతం పంత్ ఆరోగ్యంపై చర్చ మొదలైంది. వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్, సాయి సుదర్శన్‌తో కలిసి దూకుడుగా ఆడుతూ 48 బంతుల్లో 37 పరుగులు చేశాడు. ఆ క్రమంలో రెండు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టాడు. అయితే, చివరి సెషన్‌లో క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ ఆడబోయి, బంతి అతని కుడి కాలి బూట్‌పై బలంగా

# బిజినెస్



## ఆగస్టులో 15 రోజులు బ్యాంకులకు సెలవులు.. ముందే ప్లాన్ చేసుకోండి




మీరు ఆగస్టులో బ్యాంకు పనుల కోసం వెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ముందు ఈ నెల బ్యాంకు సెలవుల వివరాలు తెలుసుకోండి. ఎందుకంటే ఈసారి ఆగస్టు నెలలో బ్యాంకులకు దాదాపు 15 రోజులు సెలవులు ఉన్నాయి. అంటే మిగతా 15 రోజులే బ్యాంకులు పని చేయబోతున్నాయి. ఈ సెలవుల్లో పండుగలు, ఆదివారాలు, రెండో, నాలుగో శనివారాలు కూడా ఉన్నాయి. అయితే ఈ సెలవులు రాష్ట్రాన్ని బట్టి మారవచ్చు. కాబట్టి మీ బ్యాంకు పనులను ముందుగానే ప్లాన్ చేసుకోండి, అవసరమైన పనులు చేసుకోవడంలో ఇబ్బంది కలగకుండా చూసుకోండి.

## పెరిగిన ధరలకు బ్రేక్.. భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు

పసిడి ప్రియులకు గుడ్ న్యూస్. భారతదేశంలో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం జులై 25, 2025న ఉదయం 6:10 గంటల సమయానికి, 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.1,380 తగ్గి రూ.1,00,960 స్థాయికి చేరగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.92,540కి పడిపోయింది. అదే సమయంలో, వెండి ధర కిలోకు రూ.2,000 తగ్గి రూ.1,17,100కి చేరుకుంది. ఈ ధరల పతనం దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో కూడా కనిపిస్తోంది.




## కెనరా బ్యాంక్ లాభం రూ 4752 కోట్లు



ప్రభుత్వ రంగంలోని కెనరా బ్యాంక్.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన రూ.38,063 కోట్ల ఆదాయంపై రూ.4,752 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాది ఇదే సమయంలో ఆర్జించిన ఆదాయం రూ.34,020 కోట్లు కాగా లాభం రూ.3,905 కోట్లుగా ఉంది. వార్షిక ప్రాతిపదికన క్యూ1లో లాభం 22్న పెరిగింది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంకు ఆర్జించిన వడ్డీ ఆదాయం రూ.28,701 కోట్ల నుంచి రూ.31,003 కోట్లకు పెరిగింది. అయితే నికర వడ్డీ ఆదాయం మాత్రం 2 శాతం క్షీణించి రూ.9,166 కోట్ల నుంచి రూ.9,009 కోట్లకు తగ్గింది. నికర వడ్డీ మార్జిన్ 2.55 శాతం నుంచి 2.9 శాతానికి పెరిగిందని కెనరా బ్యాంక్ ఎండీ, సీఈఓ కే.సత్యనారాయణ రాజు తెలిపారు. కాగా రెగ్యులేటరీ అనుమతులకు లోబడి ప్రస్తుత త్రైమాసికంలోనే తమ అనుబంధ కంపెనీల్లో ఒకటైన కెనరా రొబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఏఎంసీ) లిస్టింగ్ చేయనున్నట్లు ఆయన చెప్పారు. మరో కంపెనీ కెనరా హెచ్‌ఎస్‌బీసీ లైఫ్ ఇన్సూరెన్స్‌ను వచ్చే త్రైమాసికంలో లిస్టింగ్ చేస్తామని ఆయన వెల్లడించారు. సమీక్షా కాలంలో బ్యాంక్ నిర్వహణాపరమైన లాభం రూ.7,616 కోట్ల నుంచి రూ.8,554 కోట్లకు పెరిగింది.తగ్గిన ఎన్‌పీఏలు: కాగా జూన్ త్రైమాసికంలో బ్యాంక్ స్థూల మొండి బకాయిలు (ఎన్‌పీఏ) 4.14% నుంచి 2.69 శాతానికి, నికర ఎన్‌పీఏలు 1.24% నుంచి 0.63 శాతానికి తగ్గాయి. బ్యాంక్ మంజూరు చేసిన స్థూల రుణాలు 12్న వృద్ధితో రూ.10,96,329 కోట్లకు చేరాయి. ఎన్‌పీఏలు తగ్గిన కారణంగా మొండి బకాయిల కోసం కేటాయింపులు రూ.2,171 కోట్ల నుంచి రూ.1,845 కోట్లకు తగ్గాయి. ఈ ఏడాది జూన్ నాటికి ఆస్తులపై రాబడి 1.14% ఉంది. బ్యాంక్ సీఏఆర్ 16.38% నుంచి 16.52 శాతానికి చేరింది. బ్యాంక్ ప్రపంచ వ్యాపారం 10.98% పెరిగి రూ.25,63,984 కోట్లకు చేరగా ప్రపంచ డిపాజిట్లు 9.92% వృద్ధితో రూ.14,67,655 కోట్లకు చేరాయి.

## మళ్లీ లేఆఫ్స్‌కు సిద్ధమవుతున్న ఇంటెల్.. ఈసారి ఏకంగా 25 వేల మంది..




ఇంటర్నెట్ డెస్క్: ప్రముఖ చిప్ మేకర్ ఇంటెల్ భారీగా లేఆఫ్స్‌కు సిద్ధమవుతోంది. ఈ మారు ఏకంగా 25 వేల మందిని తొలగించేందుకు సిద్ధమవుతున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఏప్రిల్ 2025 నుంచి ఇప్పటివరకూ ఇంటెల్ 15 శాతం మంది (15 వేలు) ఉద్యోగులను తొలగించింది. గతేడాది కూడా 15 వేల మంది ఉద్యోగులను సాగనంపింది. ఇక లేఆఫ్స్ తప్పవని ఇంటెల్ ఇటీవల రెండో త్రైమాసిక ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా ప్రకటించింది. %సంస్థ క్లిష్టపరిస్థితుల్లో ఉన్న విషయాన్ని సీఈఓ లిప్ బూ టాన్ ఉద్యోగులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. సంస్థలో కార్యకలాపాలు మరింత సులభతరం చేసేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి దశలో బాధ్యతాయుత వైఖరిని పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో ఇంటెల్ ఖర్చులను తగ్గించుకునేందుకు పలు చర్యలు చేపడుతోంది. జర్మనీ, పోలాండ్‌లో కొత్త ఫ్యాక్టరీ నిర్మాణాల ప్రణాళికలను పక్కన పెట్టింది. అమెరికాలోని ఓహాయో రాష్ట్రంలో మొదలెట్టిన నిర్మాణాల కార్యకలాపాలు కూడా మందకొడిగా సాగుతున్నాయి. మరోవైపు, కోస్టారికాలోని కార్యకలాపాలను మలేషియా, వియత్నాంలకు బదిలీ చేసింది. నిర్వహణ ఖర్చులు తగ్గించుకుని, ఉత్పాదకత పెంచేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్టు ఇంటెల్ పేర్కొంది. ఈ ఏడాది వార్షిక నిర్వహణ ఖర్చులను 17 బిలియన్ డాలర్లకు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్టు సంస్థ ఏప్రిల్‌లో పేర్కొంది. వచ్చే ఏడాదికి ఖర్చులను 16 బలియన్ డాలర్లకు తగ్గిస్తామని వెల్లడించింది. ఈ దిశగా మంచి పురోగతి సాధిస్తున్నట్టు కూడా ఇంటెల్ గురువారం పేర్కొంది. ఇటీవల వెల్లడించిన త్రైమాసిక ఫలితాల్లో ఇంటెల్ 2.9 బిలియన్ డాలర్ల నష్టాలు చవిచూసింది. ఆదాయం మాత్రం 12.9 బిలియన్ డాలర్ల వద్దే ఉండిపోయింది. అయితే, ఈ త్రైమాసికంలో ఆదాయం 13.6 బిలియన్ డాలర్ల వరకూ ఉండొచ్చని సంస్థ అంచనా వేస్తోంది.

## బిలియనీర్‌గా మారిన ఆల్ఫబెట్ సీఈఓ సుందర్ పిచాయ్

%ఇంటర్నెట్ డెస్క్: గూగుల్ మాతృసంస్థ ఆల్ఫబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ మరో ఘనత సాధించారు. ఇటీవల ఆయన సంపద విలువ 1.1 బిలియన్ల డాలర్లకు చేరుకుంది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో ఈ వివరాలు వెల్లడయ్యాయి. ఆల్ఫబెట్ సంస్థ షేర్లు దూసుకుపోవడంతో సుందర్ పిచాయ్ సంపద విలువ కూడా అదే స్థాయిలో పెరిగింది.%2023 నుంచి ఆల్ఫబెట్ సంస్థ షేర్లు లాభాల బాటలోనే పయనిస్తున్నాయి. ఫలితంగా కంపెనీ మార్కెట్ విలువ 1 ట్రిలియన్ డాలర్ల మార్కును దాటింది. ఈ వ్యవధిలో ఇన్వెస్టర్లకు 120 శాతం మేర లాభాలు వచ్చాయి. ప్రస్తుతం ఆల్ఫబెట్ షేర్లు జీవితకాల గరిష్ఠం వద్ద ట్రేడవుతున్నాయి. ఫలితంగా సంస్థకు చెందిన ఉన్నతాధికారుల ఆస్తుల విలువ కూడా ఇదే స్థాయిలో పెరిగింది. ఈ క్రమంలో బిలియన్ డాలర్ల పైచిలుకు సంపద కలిగిన అతికొద్ది మంది నాన్ ఫౌండర్ టెక్ సీఈఓల్లో సుందర్ పిచాయ్ కూడా ఒకరిగా నిలిచారు.గురువారం త్రైమాసిక ఫలితాలు వెలువడిన తరువాత కంపెనీ షేర్లు 4.1 శాతం వరకూ పెరిగాయి. ఎనలిస్టుల అంచనాలకు మించి షేరు ధర దూసుకుపోయింది. ఇక పిచాయ్‌కు



ఆల్ఫ్‌బెట్‌లో 0.02 శాతం వాటా ఉంది. ఈ వాటా మార్కెట్ విలువ 440 మిలియన్ డాలర్లు. అంతేకాకుండా, గత పదేళ్లల్లో ఆయన 650 మిలియన్ డాలర్ల విలువైన ఆల్ఫబెట్ షేర్‌లను విక్రయించారు. ఈ షేర్లను కూడా పిచాయ్ తన వద్ద పెట్టుకుని ఉంటే ఆయన సంపద విలువ 2.5 బిలియన్‌లకు చేరుకుని ఉండేదని బ్లూమ్‌బర్గ్ అంచనా వేసింది.

## ఐఆర్‌డీఏఐ ఛైర్మన్‌గా అజయ్ సేథ్



న్యూఢిల్లీ: భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) ఛైర్మన్‌గా ఆర్థిక శాఖ, ఆర్థిక వ్యవహారాల శాఖ మాజీ కార్యదర్శి అజయ్ సేథ్‌ను ప్రభుత్వం నియమించింది. నియామకాల వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఈ నియామకానికి ఆమోదం తెలిపింది. అధికార బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మూడు సంవత్సరాల కాలం లేదా 65 సంవత్సరాల వయసు నిండే వరకు లేదా తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యే వరకు ఆయన ఈ పదవిలో ఉంటారు. నాలుగు సంవత్సరాల పాటు కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి బాధ్యతలు నిర్వహించిన సేథ్ ఈ ఏడాది జూన్‌లోనే రిటైర్ అయ్యారు. దేబాశిష్ పాండా

## భారత్ యూకే వాణిజ్య ఒప్పందం ఉభయ తారకం




న్యూఢిల్లీ: భారత-బ్రిటన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై పారిశ్రామిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఒప్పందం భారత ఐటీ, ఫార్మా కంపెనీలకూ మేలు చేయనుంది. ప్రస్తుతం బ్రిటన్ వివిధ దేశాల నుంచి ఏటా 3,000 కోట్ల డాలర్ల (సుమారు రూ.2.59 లక్షల కోట్లు) విలువైన ఫార్మా ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటోంది. అందులో మన వాటా 100 కోట్ల డాలర్ల లోపే. తాజా ఒప్పందం ద్వారా బ్రిటన్ మన ఫార్మా ఎగుమతులను ఇక జీరో డ్యూటీతో అనుమతించనుంది. దీంతో ఆ దేశానికి మన ఫార్మా ఎగుమతులు భారీగా పుంజుకుంటాయని భావిస్తున్నారు. జెనరిక్ ఔషధాలు, ఎక్స్-రే సిస్టమ్స్, ఈసీజీ మెషిన్స్, డయాగ్నోస్టిక్ పరికరాలు, సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ వంటి మెడికల్ డివైసెస్ ఉత్పత్తులను భారత్ పెద్దఎత్తున బ్రిటన్‌కు ఎగుమతి చేస్తోంది. 'బ్రిటన్‌తో కుదిరిన ఎఫ్‌టీఏ రెండు దేశాల ఆర్థిక సహకారంలో.. ముఖ్యంగా ఫార్మా రంగంలో ఒక ప్రధాన మైలురాయి. గత ఏడాది మనం ఆ దేశానికి 91.4 కోట్ల డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి చేశాం. ఈ ఒప్పందంతో మన ఎగుమతులు మరింతగా పెరుగుతాయి. దీనివల్ల అక్కడి ప్రజలకీ మన ఔషధాలు చౌకగా లభిస్తాయి. అక్కడి నుంచి మన ఫార్మా రంగంలోకి మరింత ఎఫ్‌డీఐ వచ్చే అవకాశం ఉంది' అని ఫార్మాగ్జిల్ ఛైర్మన్ నమిత్ జోషి చెప్పారు. అక్కడి ప్రాజెక్టులు పూర్తి చేసే ఉద్యోగులకు మూడేళ్ల పాటు అక్కడి సామాజిక భద్రతా పథకాల కోసం చేసే చెల్లింపుల నుంచి మినహాయింపు లభించింది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006